


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శుక్రవారం డిసెంబరు 22,2023**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - శుక్ల పక్షంతిథి:దశమి ఉ9.37వరకువారం:శుక్రవారం(భృగువాసరే) నక్షత్రం:అశ్వని రా11.08 వరకు యోగం:పరిఘము మ1.23వరకుకరణం:గరజి ఉ9.37 వరకు తదుపరి వణిజ రా8.45 వరకువర్జ్యం:ఉ7.19 - 8.51దుర్ముహూర్తము: ఉ8.41 - 9.25మ12.20 - 1.04 అమృతకాలం:సా4.16 - 5.47రాహుకాలం:ఉ10.30 - 12.00యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 97 వైఎస్ఆర్/కడప శుక్రవారం 22 డిసెంబర్ 2023 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 97 YSR/KADAPA Friday 22 December 2023 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# న్యాయపాలనకు కట్టుబడి ఉన్నాం

### ఎవరైనా సమాచారమిస్తే పరిశీలిస్తాం
### : మోదీపన్నూ హత్యకు కుట్రపై తొలిసారిగా స్పందన

దిల్లీ: ''డిసెంబర్ 21 (తరణం బ్యూరో)భారతదేశం న్యాయపాలనకు కట్టుబడి ఉంది. మా పౌరులు ఏదైనా మంచో, చెడో చేయవచ్చు.ఆ సమాచారం మాకు ఎవరు అందజేసినా పరిశీలనకు సిద్ధంగా ఉన్నాం'' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అమెరికా, కెనడా పౌరసత్వాలు ఉన్న సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు పన్నిన విఫలమైన కుట్రకు సంబంధించి భారత్ ప్రమేయంపైన అమెరికా చేసిన ఆరోపణలపై మొదటిసారిగా మోదీ స్పందించారు. బ్రిటిష్ దినపత్రిక 'ఫైనాన్షియల్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ విషయంపైన మాట్లాడారు. భారత్, అమెరికా సంబంధాల బలోపేతానికి చక్కటి ద్వైపాక్షిక మద్దతు ఉందని, కొన్ని సంఘటనలను ఈ దౌత్యపరమైన బంధాలకు అనుసంధానించడం సరికాదన్నది తన అభిప్రాయమన్నారు. ఇరు దేశాల సంబంధాలకు లభిస్తున్న మద్దతు పరిణతి చెందిన, స్థిరమైన భాగస్వామ్యానికి స్పష్టమైన ప్రతీకగా అభివర్ణించారు. పన్నూ హత్యకు పన్నిన విఫల కుట్రలో నిఖిల్ గుప్తా అనే వ్యక్తి భారత ప్రభుత్వ ఉద్యోగితో కలిసి పనిచేశాడని అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై విచారణకు భారత్ ఇప్పటికే ఓ కమిటీని నియమించింది.విదేశాల్లో ఉంటూ హింసను ప్రేరేపిస్తే ఎలా?''విదేశాల్లో ఉంటున్న



కొన్ని తీవ్రవాద బృందాల కార్యకలాపాలపై మేము తీవ్రమైన ఆందోళనతో ఉన్నాం. భావప్రకటన స్వేచ్ఛ ముసుగులో ఈ శక్తులు బెదిరింపులకు పాల్పడి హింసను ప్రేరేపిస్తున్నాయి'' అని ప్రధాని ఆక్షేపించారు. భద్రత, ఉగ్రవాద వ్యతిరేక సహకారం అమెరికాతో భారత్ సంబంధాల్లో కీలకమైన అంశాలని తెలిపారు. ''మనం బహుపాక్షిక యుగంలో జీవిస్తున్నామన్న వాస్తవాన్ని అంగీకరించాలి. ప్రపంచం పరస్పర అనుసంధానమై, ఆధారపడి నడుస్తోంది. అన్ని విషయాల్లో సహకారానికి సంపూర్ణ ఒప్పందం ముందస్తు అవసరం కాదన్న నిజాన్ని ఈ వాస్తవికతే మనం గుర్తెరిగేలా చేస్తోంది'' అన్నారు

# సమోసాకు డబ్బుల్లేక చాయ్‌తో సరిపెట్టారు

### విపక్షాల 'ఇండియా' కూటమి భేటీపై
### జేడీయూ నేత వ్యంగ్యం



ఢిల్లీ: డిసెంబర్ 21 (తరణం బ్యూరో)ఢిల్లీలో మంగళవారం విపక్షాల 'ఇండియా' కూటమి భేటీలో ప్రస్తావనకు వచ్చిన కీలకాంశాలపై ఓ వైపు చర్చ జరుగుతుంటే అక్కడ సమోసాలు ఇవ్వలేదంటూ జేడీ(యూ) సీనియర్ నేత సునీల్ కుమార్ పింటూ కాంగ్రెస్‌నుద్దేశిస్తూ చులకనగా మాట్లాడారుడబ్బుల్లేక కాంగ్రెస్ కనీసం సమోసాలు కూడా వడ్డించలేదని వ్యాఖ్యానించారు.'' నిన్నటి సమావేశానికి భాగస్వామ్య పార్టీల అగ్రనేతలంతా విచ్చేశారు. సీట్ల పంపకాలపై చర్చించాలనుకున్నా అది టీ, బిస్కెట్లకే పరిమితం అయింది. ఎందుకంటే కాంగ్రెస్ దగ్గర నిధులు నిండుకున్నాయి. రూ.138, రూ.1,380, రూ.13,800 ఇలా చిన్న చిన్న మొత్తాలను ఆ పార్టీ విరాళంగా సేకరిస్తోంది. ఇంకా విరాళాలు రావాల్సి ఉంది. అప్పటిదాకా సమోసాలుండవు. టీ, బిస్కెట్లతో సరిపెట్టుకోవాలి. సమోసాలు లేకుండా ఎలాంటి తీవ్రమైన చర్చలు జరగబోవు'' అని సునీల్ పింటూ వెటకారంగా అన్నారు. సంబంధిత వీడియోను బీజేపీ నేత అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేశారు.ఆయ్.. హిందీ తెలియాల్సిందేవిపక్షాల కూటమి సమావేశంలో నితీశ్ కుమార్ ప్రసంగిస్తుండగా డీఎంకే నేత టీఆర్ బాలు బాగా ఇబ్బంది పడ్డారు. హిందీరాని బాలుకు నితీశ్ హిందీ ప్రసంగం అర్థంకాలేదు. అర్థంచేసుకునేందుకు తన పక్కనే కూర్చున్న ర్జాీయ జనతాదళ్ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝూను సాయంకోరారు. 'మీ ప్రసంగాన్ని ఆయనకు అర్థమయ్యేలా అనువాదం చేయొచ్చా?' అని నితీశ్‌ను ఝా కోరారు. దీంతో ఆగ్రహించిన నితీశ్.. ' హిందీ మన జాతీయ భాష. అందుకే మన దేశాన్ని హిందుస్తాన్‌గా పిలుచుకుంటాం. హిందీ అందరి భాష. అలాంటి హిందీ తెలియాల్సిందే. నేర్చుకుని అర్థంచేసుకోవాలి. మీరు అనువాదాలు ఏవీ చేయకండి'' అని ఝూను వారించారు.

# యాదాద్రి ప్రాజెక్టుపై న్యాయవిచారణకు
# సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: డిసెంబర్ 21 (తరణం బ్యూరో) విద్యుత్ రంగంపై న్యాయ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. యాదాద్రి ప్రాజెక్టుకు సంబంధించి తనపై వస్తున్న ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు సీఎం చెప్పారుఅసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. యాదాద్రి పవర్ ప్రాజెక్టు సహా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందం, భద్రాద్రి ప్రాజెక్టులో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడకంపై న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు.''ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందం లోపభూయిష్టంగా ఉంది. ఒప్పందాల వెనుక ఉన్న ఉద్దేశాలు బయటకు రావాలి. టెండర్లు లేకుండా ఒప్పందం చేసుకున్నారు. దీనిపై ఆనాడే మేం పోరాటం చేస్తే.. మార్షల్స్‌తో మమ్మల్ని సభ నుంచి బయటకు పంపారు. ఛత్తీస్‌గఢ్ ఒప్పందంపై ఓ అధికారి నిజాలు చెబితే ఆ ఉద్యోగి హోదా తగ్గించి మారుమూల ప్రాంతాలకు పంపారు. ఛత్తీస్‌గఢ్‌తో 1000 మెగావాట్ల ఒప్పందం చేసుకోగా.. దీనివల్ల ప్రభుత్వంపై రూ.1362కోట్ల భారం పడింది. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో రూ.వేల కోట్ల అవినీతి జరిగింది. భద్రాద్రి, యాదద్రి పవర్ ప్రాజెక్టులపై న్యాయ విచారణ జరిపిస్తాం. వ్యవసాయ విద్యుత్ అనేది ప్రజల సెంటిమెంట్. దీని ఆధారంగా ఒప్పందాలు



చేసుకున్నారు. వాటితో ఇండియా బుల్స్ కంపెనీకి లాభం చేకూర్చి రాష్ట్రాన్ని ముంచేశారు'' అని రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. 24 గంటల విద్యుత్‌పై అఖిల పక్షంతో నిజనిర్ధారణ కమిటీ వేస్తామని చెప్పారు. యాదాద్రి ప్రాజెక్టు ప్రారంభించి 8 ఏళ్లయినా పూర్తికాలేదని రేవంత్ గత ప్రభుత్వాన్ని విమర్శించారు.

# ఐనాక్స్ ఇండియా అదుర్స్.. 44 శాతం ప్రీమియంతో లిస్టింగ్

దిల్లీ: డిసెంబర్ 21 (తరణం బ్యూరో)క్రయోజనిక్ ట్యాంకులు తయారు చేసే ఐనాక్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ గురువారం లిస్టింగ్‌లో అదరగొట్టింది.ఇష్యూ ధర రూ.660 కంటే 44 శాతం ప్రీమియంతో ఈ కంపెనీ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయ్యాయి. బీఎస్ఈలో 41.38 శాతం ప్రీమియంతో రూ.993.15 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. తర్వాత 48 శాతం లాభంతో రూ.978కు చేరాయి. అటు ఎన్ఎస్ఈలోనూ 43.88 శాతం లాభంతో రూ.949.65 వద్ద ఈ షేర్లు ట్రేడింగ్‌ను ఆరంభించాయి.లిస్టింగ్‌లో రాణించిన నేపథ్యంలో కంపెనీ మార్కెట్ విలువ ఈ ఉదయం రూ.8,522 కోట్లకు చేరింది. రూ.1459.32 కోట్ల ఐపీఓకు సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ విభాగంలో 61.28 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి. ధరల శ్రేణిని రూ.627-660గా కంపెనీ నిర్ణయించింది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తుండడంతో నిధులన్నీ వాటాదారులకే




వెళ్లనున్నాయి. వడోదరకు చెందిన ఐనాక్స్ ఇండియా 30 ఏళ్లుగా క్రయోజనిక్ ట్యాంకుల డిజైన్, ఇంజినీరింగ్, తయారీ తదితర రంగాల్లో సేవలు అందిస్తోంది

# సీఎం జగన్‌కు బర్త్ డే విషెస్ తెలిపిన ప్రధాని మోదీ



అమరావతి: డిసెంబర్ 21 (తరణం బ్యూరో) ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ ద్వారా సీఎం జగన్‌ను విష్ చేశారుసీఎం జగన్ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ప్రధాని ఆకాంక్షించారుసీఎం జగన్ పుట్టిన రోజు పురస్కరించుకుని గురువారం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో భారీఎత్తున సేవా కార్యక్రమాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు చేపట్టాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మొక్కలు నాటడంతో పాటు అన్నదానం, వస్త్రదానాలు చేస్తున్నారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పరిణీ చేస్తున్నారు. రక్తదాన శిబిరాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.గవర్నర్ శుభాకాంక్షలు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామ మందిర ప్రతిష్ఠాపన:

### విపక్ష నేతలకు ఆహ్వానం



లక్నో:డిసెంబర్ 21 (తరణం బ్యూరో) అయోధ్యలో జనవరి 22న జరగనున్న రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కీలక విపక్ష నేతలకు కూడా ఆహ్వానం అందింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్, మల్లికార్జున్ ఖర్గే, అధిర్ రంజన్ చౌదరి, జేడీ(ఎస్) అధినేత దేవేగౌడలకు ఆహ్వానాలు పంపినట్లు విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ తెలిపారురానున్న రోజుల్లో మరింత మంది విపక్ష నేతలకు ఆహ్వానాలు అందే అవకాశం ఉందని సమాచారం. అయితే.. ఈ కార్యక్రమానికి విపక్ష నేతలు గైర్హాజరయ్యే అవకాశం ఉంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈ వేడుకకు హాజరవనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలు ఇప్పటికే జోరందుకున్నాయి. జనవరి 15 నాటికి ఏర్పాట్లన్నీ పూర్తి కానున్నాయి. ప్రాణ ప్రతిష్ఠ పూజ జనవరి 16న ప్రారంభమై జనవరి 22కు ముగియనుంది. రామ మందిర ప్రతిష్ఠాపన వేడుకలో భాగంగా జనవరి 17న 100 దేవతా విగ్రహాలతో శ్రీరాముడి జీవితంలోని దృశ్యాలను ప్రదర్శిస్తూ ఊరేగింపు ఉంటుంది. ఈ ఊరేగింపులో శ్రీరాముడు పుట్టినప్పటి నుంచి వనవాసం వరకు సాగిన జీవితం, లంకపై విజయం, అయోధ్యకు తిరిగి రావడం వంటి చిత్రాలు ఉంటాయని ప్రధాన శిల్పి రంజిత్ మండల్ తెలిపారు.

# డిసెంబరు 27న యథావిధిగా
# సింగరేణి ఎన్నికలు



హైదరాబాద్: డిసెంబర్ 21 (తరణం బ్యూరో) సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు ఈ నెల 27న యథావిధిగా జరగనున్నాయి. డిసెంబరు 27లోగా ఎన్నికలను నిర్వహించాలని ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం అక్టోబర్‌లో ఉత్తర్వులు ఇచ్చింది.అయితే, మరోసారి ఎన్నికలు వాయిదా వేయాలని హైకోర్టులో సింగరేణి కంపెనీ మధ్యంతర పిటిషన్ వేసింది. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఎన్నికలు వాయిదా వేయాలనే అభ్యర్థనను తోసిపుచ్చింది. దీంతో ముందుగా ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ నెల 27న ఎన్నికలు యథావిధిగా జరగనున్నాయి.

తరణం | వైఎస్ఆర్/కడప | 2 | శుక్రవారం, 22 , డిసెంబర్ 2023

## గ్రామాలు లో ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు




"సమరసతా సేవ ఫౌండేషన్" ఆధ్వర్యంలో గ్రామాలు లో ధనుర్మాసం ప్రారంభం నుండి మేలుకొలుపులు ప్రారంభించారు,గురువారం తుప్పుతూరులో యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు పాల్గొన్నారు.ఈ ధనుర్మాసం మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసమని ధనుర్మాసమంతా విష్ణు పారాయణాలతో దేవాలయాలు మారుమోగుతాయి,మార్గశిరం ఈ మాసంలోనే ధనుర్మాసం జరుగుతుంది... మాసాలలో మార్గశిరాన్ని నేనే అని విష్ణుమూర్తి స్వయంగా చెప్పుకున్నారంటే ఈ మాసానికి వున్న విశిష్టత అర్ధమవుతుంది,మార్గశిరం అంటే మార్గాల్లో శ్రేష్టమైనదని అర్థం.తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగమని,తిరుమలలో సుప్రభాతం బదులు తిరుప్పావై పఠిస్తారంటే ఈ మాసానికి ఎంత పవిత్రత ఉందో తెలుసుకోవచ్చని అన్నారు.పెదపాటి రమణారావు,దేశం శెట్టి కృష్ణవేణి,పెదపాటి ధనంజయ్,రెడ్డి దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బి సిలకు రిజర్వేషన్ కల్పించాలి

### -బి సి సంక్షేమ సంఘం నాయకులు.




కడప, చిన్న చౌక్, డిసెంబరు-21-(తరణం విలేఖరి)-చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అలాచేయనిచో కేంద్రప్రభుత్వం తగినమూల్యం చెల్లించుకోక తప్పదని బీసీ సంక్షేమసంఘం జిల్లాఅధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్,బీసీ పార్లమెంటు అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, సలహాదారు సుంకేసుల ఖాదరభాష అన్నారు. బుధవారం స్థానిక పాతరిమ్స్ లోని బీసీ సంక్షేమసంఘం కార్యాలయంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు సమావేశాలలో బీసీల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని జిల్లా కార్యవర్గంమొత్తం ముక్తకంఠంతో డిమాండ్ చేసిందని తెలిపారు. దేశజనాభాలో 52 శాతంఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీల జనగణన కేంద్రప్రభుత్వం వెంటనే చేపట్టాలని వారు కోరారు. కేంద్రప్రభుత్వం మంత్రివర్గంలో బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని, బీసీలకు అన్వయించే క్రీమిలేయర్ ను రద్దుచేయాలని వారు సూచించారు. అనంతరం నూతనంగా పార్లమెంట్ అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన రామాంజనేయులును జిల్లానాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు కళ్ళ సుధాకర్, గురుస్వామి, మునిరత్నం గౌడ్, రామ్మూర్తి నాయుడు,నరసింహ, మల్లికార్జున యాదవ్, బి నాగభూషణం ఆచారి, తగిలి వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, దస్తగిరి, రంగయ్య, టి మల్లికార్జున యాదవ్,శ్రీనివాసులు, సుబ్బారావు, నారాయణమ్మ, జయశ్రీ, జింక జయలక్ష్మి, ధనలక్ష్మి, యువనాయకులు సిఆర్ఐ సునీల్, నంద్యాల నాగరాజు, నంద్యాల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.



మదనపల్లె డిసెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం లో మాజీ ఎమ్మెల్సి మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి ఆదేశాలు మేరకు అయన కార్యాలయం నందు గురువారం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి కార్యాలయం నందు దేశాయ్ జయదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ జన్మదిన వేడుకలకు కోళ్ళ బైలు సర్పంచ్ ఆనంద్ రెడ్డి, సురేంద్ర, మస్తాన్ రెడ్డి, నూర్, ఈశ్వర్, శ్రీనాథ్, సాయి శేఖర్ రెడ్డి, రాజేంద్ర నాయుడు, నాగరాజా రెడ్డి, నారాయణ, మల్లికార్జున, రామ, నగేష్, బాషా, సిద్దేశ్వర, మదన్, జహీర్, శ్రీరాముల రెడ్డి, రామచంద్ర, కిరణ్, నాగేంద్ర, నాగరాజా మల్లికార్జున, రమణ, సూరి ఆనంద లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్య మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేక్ ను అందరికి పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నవరత్నాలు నిర్మాత, సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రం లో కని, విని ఎరుగని రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్నారని స్పష్టం చేశారు. గత నాలుగున్నర ఏళ్ళ గా జగన్ మోహన్ రెడ్డి పెద, బడుగు, బలహీన వర్గాల కోసం వారి ఆర్థిక అభివృద్ధి కోసం ఎన్నో పథకాలతో తొర్పాటు అందించారని కితాబు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటి వ్యాప్తంగా ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు...

### సీఎం జగన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





అన్నమయ్య డిసెంబర్ 21 (తరణం బ్యూరో) రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, మాట తప్పని, మడమతిప్పని నేత సీఎం వైఎస్ జగన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి నియోజక వర్గంలో వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా, పండుగ వాతావరణంలో జరిగాయి . రాయచోటి పట్టణ సమీపంలోని నక్కలవాండ్లపల్లె సమీపంలోని వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం నందు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, జెడ్ పిటిసి వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, ఏపి ఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ ప్రభావతమ్మ, తిరుపాల్ నాయుడు, ఎంపిటిసి చిట్టెమ్మ, ఆంజనేయులు నాయుడు, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చెదరని చిరునవ్వే ఆయుధంగా, పోరాడే గుణమే బలంగా, మహానేత వైఎస్ఆర్ ఆశయాలే వారసత్వంగా, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం జగన్ నడిపిస్తున్నా రన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్ రికార్డ్ సాధిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమానికి తండ్రి వై ఎస్ ఆర్ ఒకడుగు ముందుకేస్తే జగన్ రెండడుగులు ముందుకేస్తు న్నారన్నారు. వేల కోట్ల రూపాయల నిధులను సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాలలోకే అందచేసారన్నారు. అర్హతే ఆధారంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నారన్నారు. తన పాదయాత్రలోనూ, ఎన్నికల సమయంలోనూ ఇచ్చిన హామీలను నాలుగన్నరేళ్ళ పాలనలో తొంభై తొమ్మిది శాతానికి పైగా హామీలను నెరవేర్చిన ఘనత దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతుల పక్షపాతిగా జగన్ నిలుస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అవి రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రజల గుండెల్లో జగన్ సుస్థిర స్థానం సంపాదించుకు న్నారన్నారు. ప్రజా రంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. ఆయురా రోగ్యాలతో, నిండు నూరేళ్లు సీఎం జగన్ వర్ధిల్లాలని మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్ అలీ ఖాన్, కొలిమి ఛాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, జాకీర్, గౌస్ ఖాన్, షబ్బీర్, సాదిక్ అలీ, జయన్న నాయక్, భాస్కర్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, వెంకట్రామి రెడ్డి, రౌనక్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ విజయ భాస్కర్, రియాజ్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, పల్లా రమేష్, అన్నా సలీం, జి ఎం డి ఇర్షాద్, ఇర్ఫాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ముదిరాజ్ యువ సేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, శంకర్ రెడ్డి, నాసీర్, నేలపాటి వెంకటేష్, షిరిడీ సాయి మహిళా కళాశాల అధినేత చలమారెడ్డి, కొత్తిమీర ప్రసాద్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, నారాయణ రెడ్డి, వెంకట రెడ్డి, సహదేవ రెడ్డి, వెంకట రమణ, ప్రదీప్, జావీద్, అమీర్, సిద్దారెడ్డి, డీలర్ నాగేంద్ర, శివారెడ్డి, నవాజ్ క్రిష్, సురేష్, భద్రి సుబ్రమణ్యం, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర ప్రతి అడుగు భరోసా కల్పించింది

### - కొణతాల వెంకటరావు



(అనకాపల్లి.డిసెంబర్21, తరణం ప్రతినిధి)లోకేష్ పాదయాత్ర కుప్పం నుండి ప్రారంభమై చిత్తూరు జిల్లా దాటకముందే ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన మూడు ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించదానికి లోకేష్ యువగళం పాదయాత్ర ఉ పయోగపడిందని,రానున్న ఎన్నికలలో తెలుగుదేశం విజయదుంబిడి మోగిస్తుందని, అధికార వైసీపీకి పోలిపల్లి బహిరంగ సభ తో తాడేపల్లిలో ప్రకంపనలు చెలరేగేయని,తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఈరోజు పార్లమెంట్ కార్యాలయంలో విలేకరి సమావేశంలో వైసీపీపై ఘాటుగా విమర్శలు చేశారు. ప్రతి నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ తన మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెత్తించారని, వైసిపి ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేశారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరిన విషయం అందరినీ ఆకట్టుకుందని పాదయాత్రలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, యువతి యువకులకు, అభిమానులకు సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి విశేషమైన స్పందన వచ్చిందని, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నారా లోకేష్ కాబట్టి, వైసిపి ఆయన వ్యక్తిత్వం పైన, భాష పైన హేళనలు చేసి, చులకన చేసే కుట్రకు పూనుకున్నారని, రాజకీయ నిప్పుల కొలిమిలోకి నెట్టి వినోదాలు చేసుకున్నారని, ఇప్పుడు అది యువగళమనే ఆయుధంలా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని దహించి వేసేందుకు సిద్ధమైందని, పాదయాత్రను ఎలాగైనా అడ్డుకునేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని, పోలీసులను ఉసుగొల్పి, అక్రమ కేసులు బనయించారని , వీధి రౌడీలతో అల్లరి సృష్టించేందుకు పూనుకున్నారని, ఆఖరికి యువగళం సిబ్బందిపై దాడి చేయించారని, అక్రమ కేసులు పెట్టి చివరకు చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు తరలించడం ద్వారా పాదయాత్రను నిలిపివేసి తాడేపల్లి ప్యాలెస్ శునకానందం పొందిందని వెంకటరావు విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల ఎనిమిది మాసాలు అయినప్పటికీ ఒక్క పరిశ్రమ రాష్ట్రానికి తీసుకు రాలేదని, ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదని పైగా 13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, ఆరు లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పిన ఒక్క ఉద్యోగం రాలేదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పిరియాడిక్ లేబర్ ఫోర్సు సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్ లో నిరుద్యోగంతో దేశంలో ఏపీ ప్రథమ స్థానంలో నిలబెట్టారని,1745 మంది నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 20 లక్షల కోట్లు పెట్టుబడులు, 30 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకుందని, సుమారు పది లక్షల మందికి ఉ ద్యోగాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు కల్పించిందని, ఐదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 17,591 ఉద్యోగాలు ఇచ్చామని నారా లోకేష్ ప్రతి సభలో వైసీపీ వైఫల్యాలను ఎండగడుతూ అబద్ధాలు మోసాలు, దాడులు కుంభకోణాలు, భూ కబ్జాలు ప్రజలకు వివరిస్తూ, కుప్పం నుండి ప్రారంభమైన పాదయాత్ర 3132 కిలోమీటర్లు 226 రోజులు 97 నియోజకవర్గాలలో యువగళ%శీ% నిర్వహించి పోలిపల్లి బహిరంగ సభ ద్వారా జగన్ రెడ్డికి ఓటమి తప్పదని హెచ్చరిస్తూ పార్టీ శ్రేణులకు జనసేన శ్రేణులకు ఎన్నికల్లో విజయం తథ్యమని పార్టీ అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్, బాలకృష్ణ, మనోహర్ భరోసా కల్పించారని, బహిరంగ సభను విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారని వెంకటరావు అన్నారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ నోబుల్ టీచర్స్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 35 వార్డులో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యే "వాసుపల్లి" చేతుల మీదగా పేదలకు చీరలు పంపిణీ



(విశాఖపట్నం.డిసెంబర్ 21, తరణం ప్రతినిధి)35 వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై భారీ కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత నిధులతో సుమారు 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం సామాన్య విషయం కాదన్నారు,ఇటువంటి కోట్లాదిమంది అభిమానులున్న ఏకైక పార్టీ వైసీపీ మాత్రమే అన్నారు.వైసిపి పార్టీ బలోపేతానికి అలుపున కనక రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. తప్పకుండా భవిష్యత్తులో ఇటువంటి నాయకులకు వైసిపి ప్రభుత్వం మంచి గుర్తింపు నిచ్చేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,పెద్దలు వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. అలుపున కనక రెడ్డి మాట్లాడుతూ... పేదల పెన్నిధి, నిత్యం ప్రజల్లో ఉండి దక్షిణ నియోజకవర్గం ప్రజలకు కుటుంబ సభ్యుడిలా ఆదుకుంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ని అఖండ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా 175 నియోజకవర్గాలకు గాను 175 సీట్లు వైసిపి గెలుచుకునే విధంగా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 35వార్డ్ ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి,30వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాల రావు, క్లస్టర్ ఇంచార్జ్ కోన శంకర్, సిటీ సెక్రటరీ ఆదివిష్ణు, సిటీ జాయింట్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, లండా రమణ, ఆర్. రవి, జి.గంగాధర్, బత్తుల రాము, పి రమణమూర్తి, బాలు, అరుగుల రాజు, సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు, వైస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కడప, చిన్న చౌక్, డిసెంబరు -21-(తరణం విలేఖరి)-గురువారం (21-12-2023) కడపజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రకార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియాచైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి, విశిష్ట అతిధిలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, నగరఅధ్యక్షులు విష్ణు ప్రీతంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానుద్దేశించి తులసిరెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ అనేది రెండు గ్రీకు పదాల కలయిక 'క్రిస్' అంటే క్రీస్తు 'మస్' అంటే ఆరాధించడం క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడం. దేవుడు తాను సృష్టించిన మనుషుల్ని ఎంతో ప్రేమించాడు. పాపులను రక్షించేందుకు పరలోకాన్ని విడిచి తానుకూడా భూలోకంలో మనిషిగా జన్మించాడని అన్నారు.గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ యేసుక్రీస్తు ఈ భూమి మీద 33½ సంవత్సరాలు జీవించాడు. ఆయన అనుసరించిన మార్గం సర్వమానవాళికి ఆదర్శం అన్నారు. విష్ణు ప్రితమ్ రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రతివిషయంలో మనకు మార్గదర్శిగా నిలిచాడు, ఈ లోకంలో ఆయన చెప్పిన మాటలు, చేసిన బోధలు విని ఆచరిస్తే మనం ధన్యులం అవుతామన్నారు.కల్వరి అపోస్తలిక్ పరిచర్యలు అధ్యక్షులు, పాస్టర్ బిట్టి జాన్, సామ్యూల్, వరప్రసాద్, క్రిస్మస్ గీతాలు, క్రిస్మస్ విశిష్టత, ప్రార్థనలతో ఆధ్యాత్మిక



వాతావరణం నింపారు. ఈ కార్యక్రమంలో మోపూరి వెంకట రమణారెడ్డి, కోటపాటి లక్ష్మయ్య, మధురెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మామిళ్ళ బాబు, ఖాదర్ ఖాన్, కుళ్లాయప్ప, కోపూరి శ్రీనివాసులు, ఆనంద్, గౌసియా షేక్, నాగరాణి, గౌరీ, నరసింహారెడ్డి, మామిళ్ళ నరసింహులు, పృథ్వి, ఊర్మిళ, చాంద్ బాషా, పటాన్, మహమ్మద్ అలీ ఖాన్, అబ్దుల్ రసూల్, వేణుగోపాల్ ,సూర్యం, అశోక్, ఉత్తన్న, అమర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకిచ్చిన హామీలఅమలులో రాష్ట్రప్రభుత్వం విఫలం

-అంగన్వాడీల సేవలు ప్రశంసనీయం.
-సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణమద్దతు.
-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి.



కడప, చిన్న చౌక్, డిసెంబరు -21-(తరణం విలేఖరి)-రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టుఎదుట సమ్మెచేస్తున్న అంగన్వాడీలకు ఆయన తమమద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిరోజులుగా అంగన్వాడీలు సమ్మెచేస్తుంటే సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. లక్షా పదివేల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్నారని



పేర్కొన్నారు. మహిళలు కన్నీరుకారిస్తే మంచిదికాదని ఆయన పేర్కొన్నారు. శాంతియుతంగా సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వానికి సూచించారు. అంగన్వాడీ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ మానసపుత్రిక అన్నారు. తెలంగాణలో మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో అందరి సహకారంతో కాంగ్రెస్ అధికారంలోకివస్తే వారం రోజులలోపల సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు. సీఎం స్పందించకపోతే ఓటు అనే ఆయుధంతో అంగన్వాడీలు తమసత్తా చూపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగరఅధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, జిల్లాఅధ్యక్షులు శ్రీరాములు, ఎన్ ఎస్ యు ఐ బాబు, యూత్ కాంగ్రెస్ మధురెడ్డి, చీకటి చార్లెస్, అలీఖాన్, లక్ష్మయ్య, నరసింహులు, పాలగిరి శివ, బాష, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు ప్రధానకార్యదర్శి అంజలీదేవి, డివైఎఫ్ఐ నగరకార్యదర్శి ఓబులేసు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బైజూస్ ట్యాబుల పంపిణీ



ఒంటిమిట్ట డిసెంబర్ 21 తరణం విలేఖరి సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం లో గురువారం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణంలో నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పి చైర్మన్, రాష్ట్ర గృహ నిర్మాణ డైరెక్టర్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, కొత్త మాధవరం సర్పంచ్ రామలక్ష్మమ్మ హాజరయ్యారు. వారు విద్యార్థులకు ట్యాబులను అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో వినూతన మార్పులను తీసుకురావడం కోసం అనేక రంగాల కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. విద్యార్థులకు విద్యపై అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. జగనన్న విద్యా కానుకల ద్వారా ప్రతి ఏడాది పాఠశాలల ప్రారంభం రోజు ఏడు రకాల విద్యా సామాగ్రిని విద్యార్థులకు అందజేస్తున్నారని, గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఎవరు చేపట్టలేదని అన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడంతోపాటు, వారానికి 5 గుడ్లు, మూడు చిక్కిలు, మూడు రోజులు రాగి జావా అందిస్తున్నారని అన్నారు. జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని జనవరి 21ని బైజుస్ డే గా పరిగణించే రాష్ట్రవ్యాప్తంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జగన్ మామయ్య తీపి గుర్తుగా ట్యాబులను అందిస్తున్నారని అన్నారు. పాఠశాల హెచ్ ఎం నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతము ఉన్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యారంగంలో మార్పులు వస్తున్నాయని, వాటిని విద్యార్థులు సరైన మార్గంలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ట్యాబులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి.

## మేదర కార్పొరేషన్ డైరెక్టర్ తాలే సుజాత సుబ్రహ్మణ్యం.

మదనపల్లె డిసెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని మేదర కార్పొరేషన్ డైరెక్టర్ తాలే సుజాత సుబ్రహ్మణ్యం కితాబు నిచ్చారు. గురువారం పట్టణంలోని స్థానిక మేదర వీధిలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, ఇందు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. అనంతరం మేదర కార్పొరేషన్ డైరెక్టర్ తాలే సుజాత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అవినీతి రహిత పాలన కొనసాగిస్తూ ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిని చేకూర్చుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను తీసుకొచ్చి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తన తండ్రి ఆశయ సాధన



కోసం అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తున్న గొప్ప మనసున్న నాయకుడు అన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ మరో 20 ఏళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుహేల్, ప్రసాద్ మరియు మేదర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రాజు పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

రాజంపేట. డిసెంబర్. 21 (తరణం ప్రతినిధి)జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజు పాఠశాలలో సీఈవో రఘురామరాజు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు వివిధ రకాల పరిశోధనల నమూనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ రామానుజన్ ఆచార్యుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు. విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు వారిచే వివిధ రకాల ప్రాజెక్టు నిర్వహణ చేయించడం జరుగుతోందని, ఉత్తమ [illegible]ర్శన కనబరిచిన విద్యార్థులకు జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం



సందర్భంగా శుక్రవారం బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జి శేషారెడ్డి, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించిన రాజంపేట శాసనసభ్యులు,

## జడ్పీ చైర్మన్




సిద్ధవటం డిసెంబర్ 21(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజంపేట శాసన సభ్యులు మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి ,జెట్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రభుత్వ కార్యాలయాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 51వ జన్మదిన సందర్భంగా స్థానిక వైయస్సార్సీపి సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రివర్యుల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని రాజంపేట శాసనసభ్యులు శ్రీ మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి సభను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ జగనన్న సంక్షేమం అభివృద్ధి పదంలో ఈ రాష్ట్రాన్ని విజయ పదంలో నడిపించడం జరుగుతుందన్నారు. గ్రామం సచివాలయం, విలేజ్ క్లినిక్,రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్ సాధ్యమన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి రాజంపేట నియోజకవర్గానికి తనను ఎమ్మెల్యే గా మరోసారి ఆశీర్వాదించాలని రాజంపేట శాసనసభ్యులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచులు మేరువ బాలాజీ, చేపూరి ఓబయ్య, జానకి రామయ్య ,ఎంపీటీసీ మల్లీశ్వరి వైఎస్ఆర్సిపి నాయకులు కనపర్తి సుబ్బారెడ్డి మేరువ ఈశ్వరయ్య మాజీ సర్పంచ్ మామిళ్ళ పిచ్చయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



సిద్ధవటం డిసెంబర్ 21(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం గ్రామ సచివాలయ నందు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైసీపీ నాయకులు జ్యోతి లక్ష్మీరెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52 కేజీల భారీ కేక్ ను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇంతటి ప్రజాదారణ పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలంటే మళ్ళీ ప్రజా సేవకుడైన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, సయ్యద్ హిదాయతుల్లా, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కెవి సుబ్బయ్య, వైసీపీ నాయకులు ఆలం గోపాల స్వామి, మాచుపల్లి వైసీపీ నాయకులు నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, మేకల క్రిష్టా రెడ్డి, పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహ రెడ్డి, మల్లు వెంకట సుబ్బారెడ్డి, పాటూరు శివారెడ్డి, ఆలం కృష్ణ చైతన్య, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, యల్లారెడ్డి, మాధవరం 1 మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, బండి లక్ష్మీ రెడ్డి, రావుల సుబ్బా రెడ్డి, మాచునూరు సుబ్బారెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, చేపూరి ఓబయ్య, అవ్వారు జానకి రామయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు.

## అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా.



మదనపల్లె డిసెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం 14 వ వార్డు శేష్ మహల్ థియేటర్ వద్ద వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు జరిగాయి. గురువారం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, ఇరిగేషన్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డి.రవి చంద్రా రెడ్డి, వార్డు కౌన్సిలర్ షేక్ షబానా, మాజీ కౌన్సిలర్ హస్మత్ జాన్, రమ, ఆర్పీ రెడ్డెమ్మ మంజుల, గృహ సారథులు వాలంటీర్లు ల తో కలసి రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు ను పురస్క రించుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఏ కరీముల్లా మాట్లాడుతూ జననేత జగన్మోహన్ రెడ్డి 51 వ పుట్టిన రోజు కార్య క్రమం జరుపు కోవడం చాలా సంతోషంగా వుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేయడం తో పాటు బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి సచివాలయ వ్యవస్థ తో పరిపాలనను ప్రజలకు చెరువ చేసినముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి భగవంతుడు ఆయురా రోగ్యాలను ప్రసాదించి ప్రజల మన్ననలు అందుకునే విధంగా ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. జనన్న ను మరో సారి ముఖ్య మంత్రి ని చేసు కోవడానికి అందరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్న**
**ఎమ్మెల్యే వరప్రసాద్..**
**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్**
**.పొనక దేవసేనమ్మ**
**ఎమ్మెల్సీ మెరీగ మురళీధర్..**





నెల్లూరు డిసెంబర్ 21(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైకాపా అద్వర్యంలో ఘనంగా జరిగాయి.. బనిగిసాహెబ్ పేట ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులు పూలమాలలువేసి నివాళి అర్పించారు.అనంతరం పలు సేవా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని బనిగిసాహెబ్ పేట ప్రాంతంలో ఏర్పాటై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీదర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులు పూలమాలలువేసి మన నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. అక్కడినుండి ప్రాంతీయ ఆసుపత్రికి చేరుకుని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, తదితరులు ప్రారంబించారు. నాయకులు, కార్యకర్తలు, యువతి పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తదితరులు మాట్లాడారు.ఈ సేవా కార్యక్రమాలో ఏకాపా నాయకులు కోడూరు మీరారెడ్డి. బత్తిన విజయకుమార్ ,సురేష్ రెడ్డి,గోపాల్ యాదవ్,జమళ్ళ వాసు,ముని, సాయి, ఇమ్రాన్, అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



రాజంపేట. డిసెంబర్. 21 (తరణం ప్రతినిధి)హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పేదలకు, రోడ్లు పక్కన శయనించేవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు పి.వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకీ చలి విపరీతంగా పెరిగిపోతోందని.. పేదలు, అనాథలు, బిచ్చగాళ్ళు చలిని భరించలేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. అలాంటి వారి కోసం గత 11 సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు మణి, కృష్ణయ్య, శరత్ బాబు, సుబ్బారావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థులు.




రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలలో ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం మధ్యాహ్నం మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షను సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ పరీక్షకు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ టాలెంట్ పరీక్షలలో సంబేపల్లి హైస్కూల్ విద్యార్థులు వర్షిని, నవ్యలక్ష్మి, అమృత ప్రథమ స్థానం, పృథ్వీరాజ్, తరుణ్ కుమార్ గౌడ్, రుక్సానా ద్వితీయ స్థానం సాధించారు. టాలెంట్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మేమంటోలు, మెరిట్ సర్టిఫికెట్స్ ,మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడి తాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు టాలెంట్ పరీక్షలను నిర్వహించడం వల్ల వారిలో పోటీ తత్వం పెంపొందుతుందన్నారు.మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ట్రెజరర్ పూజారి రామయ్య, మండల అధ్యక్షులు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి శేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు నాగశేషారెడ్డి, లీలమ్మ , విజయకుమారి, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ..

**. ఎమ్మెల్యే వరప్రసాద్ రావు**
**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్**
**పొనక దేవసేనమ్మ.**
**ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్**




నెల్లూరు డిసెంబర్ 21(తరణం బ్యూరో )చదువుతోనే ఉన్నతికి చేరుకోవచ్చని, విద్య, వైద్యంకోసం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు అందజేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గూడూరు పట్టణంలో ఘనంగా జరిగాయి..స్దానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి ఉన్నతికి విద్య ఒక్కటే ఆయుధమన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యకోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. నాడు నేడుకింద పాఠశాలలు అభివృద్ధి చేశారంటూ ఆయన వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి పిల్లవాడు చదువుకుంటే ఆ కుటుంబం అంతా ఎదుగుతుందన్నారు.. విద్య,వైద్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో క్రుషి చేస్తున్నారని తెలిపారు. ఇంగ్లీషు మీడియం బోధన పిల్లల ఉన్నతికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.పేదల సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఆమె వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని విజయకుమార్, సురేష్ రెడ్డి, గోపాల్ యాదవ్, జమళ్ళ వాసు, ముని,సాయి, ఇమ్రాన్, అజీజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్ల నిరసన దీక్షకు జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ సంఘీభావం





రాజంపేట.డిసెంబర్.21(తరణం ప్రతినిధి) అంగన్ వాడిల న్యాయ మైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ డిమాండ్ చేశారు. గురువారం రాజంపేట పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు, ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో పదవ రోజు అంగన్వాడి వర్కర్లు, ఆయాలు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న సమ్మెకు జనసేన పార్టీ సంఘీభావం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ జనసేన పార్టీ ఎప్పుడు అంగన్వాడీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. పది రోజులుగా అంగన్వాడి వర్కర్లు సమ్మె నిర్వహిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వారికి కనీస వేతనం 26,000వేలు ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తానే మీకు జీతాలు పెంచుతానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు జీతాలు పెంచకపోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వారి న్యాయమైన సమస్యల కోసం సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. అంగన్వాడీలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మొన్న జరిగిన బహిరంగ సభలో టిడిపి జనసేన పార్టీ 2024లో ఉమ్మడిగా ప్రభుత్వం చేపడుతుందని చేపట్టిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. రాబోవు 2024 ఎన్నికలలో ప్రజలందరూ జనసేన, టిడిపి పార్టీల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి మాట తప్పను మడమ తిప్పను అన్న నినాదం ఈరోజు సమస్యలు పరిష్కరించడంలో ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగస్తులందరికీ ఎన్నో హామీలు ఇచ్చి మాట తప్పిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఉద్యోగస్తులు నిరుద్యోగులు యువత ఆలోచించి 2024 ఎన్నికలలో టిడిపి జనసేన పార్టీలను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కత్తి సుబ్బరాయుడు, భాస్కర్ పంతులు , కోత్తూరు వీరయ్య ఆచారి, చౌడయ్య, గోవర్ధన్ ఆచారి ,జనసేన వీర మహిళలు రజిత, శిరీష ,సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు చిట్వేల్ రవికుమార్ ,ఎమ్ ఎస్ రాయుడు, సికిందర్ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# ట్యాబ్ ల ద్వారా నాణ్యమైన విద్య

**- బైజూస్ పాఠాలు విద్యార్థులకు వరం.**
**ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి**




రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి ట్యాబ్ ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తున్నదని ఇది బోధనలో నవ శకానికి నాందిగా చెప్పొచ్చని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఉదయం పాఠశాలలో 8వ తరగతి చదివే 87 మంది విద్యార్థులకు రెండవ విడత ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైజూస్ పాఠాలు విద్యార్థుల పాలిట వరమని అన్నారు. విద్యాపరంగా ప్రపంచంతో పోటీ పడేందుకు ఈ పాఠాలు దోహదపడతాయన్నారు. బైజుస్ ద్వారా యానిమేషన్, బొమ్మలు, గ్రాఫ్స్ ద్వారా విద్యార్థులు పాఠ్యాంశ భావనలను మరింత సులభంగా, క్షుణ్ణంగా, సమగ్రంగా అర్థం చేసుకోవడానికి వీలుంటుందన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూబైజూస్ తో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం వల్ల కొన్ని వేల రూపాయల విలువగల లర్నింగ్ యాప్ ప్రభుత్వ బడులలోని విద్యార్థులందరికీ ఉచితంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. అందుకు ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం సర్పంచ్ అంచల రామచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ కడపజిల్లా నూతనకమిటీ ఎన్నిక



కడప, చిన్న చౌక్, డిసెంబరు-21-(తరణం విలేఖరి)-డిసెంబర్ 18,19, తేదీలలో పోరుమామిళ్ళలో జరిగిన భారత విద్యార్థిఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 27 వ జిల్లా మహాసభలలో కడపజిల్లా నూతనకమిటీని ఎన్నుకున్నట్లు ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యంచేసి పేదవిద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. రాబోవురోజుల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులతోకలిసి పోరాటాలకు సిద్ధంకావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ 17 మందితో ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ:-జిల్లాఅధ్యక్షులు- ఎద్దు రాహుల్, జిల్లా కార్యదర్శి- గండి సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు- వీరపోగు రవి, సోమిరెడ్డి పల్లె మనోజ్, సహాయ కార్యదర్శులు- ఎర్రంపల్లి అజయ్, దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు- నవీన్, రాకేష్, సుమంత్, పి. శైలు, మిగతా వారిని కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎద్దు రాహుల్, గండి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ... జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిస్కారం కోసం, నాణ్యమైన విద్య, ఉపాదికోసం జిల్లావ్యాప్తంగా రాబోవురోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యతలను అప్పగించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు.

22.12_Thur-Tharanam 1-8.qxd 12/21/2023 7:25 PM Page 5



# బిజెపి పార్టీ నల్ల బ్యాడ్జీలతో నిరసన



ఖానాపూర్ డిసెంబర్ 21(తరణం బ్యూరో)ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధంకర్ ని రాజ్యసభ ముందు ఎగతాళి చేస్తూ అవమానపరచి అనుచిత వ్యాఖ్యలు చేసిన టి యం సి ,కాంగ్రెస్ ఎంపీ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ పట్టణకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు తక్షణమే ఉపరాష్ట్రపతి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, బీజేపీ జిల్లా నాయకులు తోకల బుచ్చన్న యాదవ్,ఆకుల శ్రీనివాస్,బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి పుప్పాల ఉపేందర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సందుపట్ల శ్రావణ్ కుమార్, బీజేపీ మండలప్రధానకార్యదర్శి పెద్ది రమేష్,మండల ఉపాధ్యక్షులు ఇనుముల స్వామి,ఎనగందుల రవి, ఐ టి సోషల్ మీడియా కొండ సురేష్, బీజేపీ నాయకులు పిట్టల భూమన్న, పొద్దుటూరి గోపాల్ రెడ్డి, పొల్సాని అనీల్ రావు,దాసరి రాజేశ్వర్, మేకల వెంకటేష్, అన్నపేనా శేఖర్, కిరణ్, రమేష్,నాగరాజు, సాయికిరణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# గొప్పమనసు చాటుకున్న జనసేన నాయకులు.

## శ్రీరామ రామాంజనేయులు.

## సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు సహపంక్తి భోజనాలు.



మదనపల్లె డిసెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు గొప్పమనసు చాటుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక మిషన్ కాంపౌండ్ పక్కన మాతా శిశు సంక్షేమ భవనం వద్ద గత 10 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న 500 మంది మదనపల్లి, రామ సముద్రం, నిమ్మనపల్లి అంగన్వాడీ టీచర్స్,వర్కర్స్ మరియు హెల్పర్లకు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అధ్యక్షతన మధ్యాహ్నం భోజనం ఏర్పాటు తదుపరి అంగన్వాడీలతో కలిసి జనసేన నాయకులు సహపంక్తి భోజనం చేస్తూ అంగన్వాడీల సాధకబాధకాలు తెలుసుకోవడమైంది. తదుపరి అంగన్వాడీలతో కలిసి ర్యాలీకి మద్దతిచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫల మైందన్నారు. పది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయ మన్నారు. టిడిపి- జనసేన కూటమి అధికారంలోకి రాగానే అంగన్వాడిల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, వీర మహిళ శోభ, మదనపల్లి జనసేన నాయకులు కుప్పాల శంకర, పాల్గున,ధరణి రాయల్, కిరణ్ కుమార్ రెడ్డి, అశ్వత్, గంగాధర, గణేశ్, మైనారిటీ నాయకులు షేక్ యాసీన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు సుప్రీం హర్ష, ఉపాధ్యక్షుడు జనసేన సోను బహదూర్,శేఖర్ లు పాల్గొన్నారు.

# పత్తి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 (తరణం ప్రతినిధి):పరిగి మండల చిట్యాల గ్రామం పత్తి శేఖర్ యాదవ్ వివాహంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ ఉపాధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. షాద్ నగర్ లోని సాయి రాజా ఏసి డీలక్స్ కన్వెన్షన్ హాల్లో జరిగిన పత్తి భారతమ్మ పత్తి వెంకటయ్య యాదవ్ కనిష్ట కుమారుడు శేఖర్ యాదవ్ తో ముష్టి సుశీల కుమార్ యాదవ్ ల ప్రథమ కుమార్తె పావని వివాహం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కలకాలం కలిసి మెలిసి ఉండాలని, ఆదర్శంగా బతకాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ మార్కెట్ చైర్మన్ అంబయ్య యాదవ్ కాలాపూర్ ఉప సర్పంచ్ సత్యం యాదవ్, సత్తయ్య, బి శ్రీనివాస్, పద్మారం వెంకటేష్ యాదవ్, యాదయ్య యాదవ్, అందేలా కుమార్ యాదవ్, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి..

## రోల్ అబ్జర్వర్ భాస్కర్..



నెల్లూరు డిసెంబర్ 21(తరణం బ్యూరో )ఓటరు జాబితాలోని క్లైయిములు, అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలు చూపించాలని సంక్షిప్త సవరణ-2024 రోల్ జిల్లా అబ్జర్వర్ పోలా భాస్కర్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 కార్యక్రమానికి సంబంధించి జిల్లా రోల్ అబ్జర్వర్ పి. భాస్కర్, కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి యం.హరి నారాయణన్ తో కలసి, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్ ఓ లు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లాలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పై సమీక్షించారు.రోల్ అబ్జర్వర్ పి. భాస్కర్ మాట్లాడుతూ.. పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నిజమైన ఓటర్లను నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలు స్వచ్ఛీకరణ చేయడం, 18 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం ఎంతో ముఖ్యమన్నారు. వివిధ రాజకీయ పక్షాల నుంచి వచ్చిన ఫిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఈసీ నిబంధనలు పాటించి పరిష్కరించాలన్నారు. ఎక్కువగా ఫిర్యాదులు వచ్చిన నియోజకవర్గాలలో వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏ చిన్న ఫిర్యాదు అందిన చాలా జాగ్రత్తగా పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సరైన విధంగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో వున్న ఫామ్-6,7,8 క్లెయిమ్స్, అభ్యంతరాలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాలపై సూచనలు తెలియజేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్ఓ లవన్న, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ కుమార్, వైఎస్ఆర్పిపి ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, మండల వెంకట శేషయ్య, తలమంచి సురేంద్రబాబు, బిజెపి ప్రతినిధులు శ్రీనివాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరికలు



పఠాన్ చేరు, డిసెంబర్ 21 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండలం జిన్నారం గ్రామం ఎంపీటీసీ లావణ్య నరేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రవీణ్, రవి, బాలు, సాయిలు, విజయ్, సాయి, ఎన్ యాదగిరి, నరేందర్, కె యాదగిరి, నరేష్, రాజేష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శంకరయ్య, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్, వైస్ ప్రెసిడెంట్ గంగు రాజు, కోటేష్ గౌడ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా విద్యారంగ అభివృద్ధి

## -కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్



ఒంగోలు డిసెంబర్ 21 ( తరణం బ్యూరో) సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది ట్యాబ్స్ పంపిణీ చేస్తున్న సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రకాశం భవనంలోని స్పందన హాలులో విద్యాశాఖ అధికారులు గురువారం నిర్వహించారు. కలెక్టర్ తోపాటు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎం.ఎల్.సి. పి.చంద్రశేఖర రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు ట్యాబ్స్ అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ప్రతి రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతోందన్నారు. ఈ క్రమంలో విద్యాబోధనలో కూడా టెక్నాలజీని సమర్ధంగా వినియోగించుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా ఒకటి నుంచి ఐదవ తరగతి కలిగిన పాఠశాలలకు ప్రతి 60 మంది విద్యార్థులకు ఒక స్మార్ట్ టి.వి. మరియు 6 నుండి 10వ తరగతి కలిగిన పాఠశాలల్లో ప్రతి సెక్షన్ కు ఒక ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐ.ఎఫ్.పి.) అందించిందన్నారు. వీటికి అదనంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 496 పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 21,617 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల్లో టీచర్లు బోధించిన పాఠ్యాంశాలను తిరిగి ఇంటివద్ద నేర్చుకోవడానికి వీలుగా ముఖ్యాంశాలను వీడియోల రూపంలో ఈ ట్యాబ్లలో చక్కగా పొందుపరిచారన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు వస్తే నివృతి చేసుకోవడానికి ఈ ట్యాబ్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పనిచేసే 'స్విఫ్ట్ ఛాట్' అనే అప్లికేషనన్ను కూడా డౌన్లోడ్ చేసినట్లు తెలిపారు. పేదలకు కూడా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. వీటిని చక్కగా ఉపయోగించుకుని వివిధ పాఠ్యాంశాలలో అవగాహన పెంచుకుంటూ ముందడుగు వేయాలని విద్యార్థులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఎం.ఎల్.సి. మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. విదేశాలకు వెళ్లేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించి వారిలో ఆత్మస్థైర్యం నింపుతున్నారని కొనియాడారు. నాడు-నేడు పథకం క్రింద కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వినియోగించుకుని విద్యావంతులుగా, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల చదువులు వారి తల్లిదండ్రులకు ఏమాత్రం భారం కాకుండా ప్రభుత్వమే పుస్తకాలు, యూనిఫారాలు, పౌష్టికాహారం అందించడంతోపాటు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన వంటి పథకాలు అమలు చేస్తోందన్నారు. సాంకేతికంగానూ ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలల్లో ఐ.ఎఫ్.పి. , స్మార్ట్ టి.వి.లను ఏర్పాటు చేయడంతోపాటు 8వ తరగతి నుంచి పై తరగతులకు ఉపయోగపడేలా ట్యాబ్లు కూడా అందించడం గొప్పవిషయమన్నారు. విద్యారంగంలో తీసుకువచ్చిన ఈ వినూత్న మార్పులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఒంగోలు నగర మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత స్థాయిని అధిరోహించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదరికం వలన విద్యార్థులు చదువు మధ్యలో ఆపకుండా ఉండడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉండడం గొప్పవిషయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వి.ఎస్.సుబ్బారావు, ఏ.ఎల్.ఎస్. కో-ఆర్డినేటర్ వి.సుబ్బారావు, డిప్యూటీ డి.ఈ.ఓ.లు, ఎం.ఈ.ఓ.లు, పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూస్తాం.

## .వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పరిధిలో గల ఎల్లమ్మబండ బస్తి సభ్యులు, పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, అనేక బస్తి కాలనీ సభ్యులు, పార్టీ శ్రేణులు గురువారం నల్లగండ్ల లోని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాంటెస్టెడ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజలతోనే ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పట్టుపోగుల ఆదినారాయణ



రాజంపేట. డిసెంబర్. 21 (తరణం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ రాజంపేటకు చెందిన పట్టుపోగుల ఆదినారాయణను బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గురువారం నియమించడం జరిగింది. గతంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా, మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పనిచేయడం జరిగింది. పట్టు పోగుల ఆదినారాయణ సేవలను గుర్తించి రాష్ట్ర బిజెపి నాయకులు ఆయనను అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు పట్టు పోగుల ఆదినారాయణ ని శాలువాతో సత్కరించడం అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ గతంలో ఓబీసీ సమస్యల పట్ల వివిధ స్థాయిలో పనిచేయడం జరిగిందని ఆయన పనితీరును రాష్ట్ర నాయకులు గుర్తించి బిజెపి ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం చాలా శుభ పరిణామం అని అన్నారు. రాబోవు రోజుల్లో పార్టీ సమస్యల పట్ల గలమెత్తి మీడియా ద్వారా వినిపించాలని, పార్టీ విధ విధానాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పట్టు పోగుల ఆదినారాయణ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరికి, జోనల్ ఇన్చార్జ్ బిట్ర శివ నారాయణకి, బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ కి, నా రాజకీయ గురువు అయిన పోతుగుంట రమేష్ నాయుడు కి, బిజెపి జిల్లా ఇన్చార్జి చంద్రమౌళి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షులు పెనుగొండ రమణ, ఎస్సీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,ఓబీసీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ నాగేంద్ర, ఓబీసీ పట్టణ సెక్రెటరీ కిరణ్,ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ ఈ మహేష్ బాబు ,యువమోర్చా నాయకులు పి. సూర్యచంద్ర, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బొజ్జ అభిరామ్, బిజెపి నాయకులు మాకం రవి లతోపాటు ఎస్సి నాయకులు, ఓబీసీ నాయకులు, యువమోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు ఆన్ లైన్ యాపుల భారం తగ్గించాలి

## జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద సచివాలయ హెల్త్ సెక్రెటరీలు నిరసన






రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి రాష్ట్ర వ్యాపితంగా గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు ఆన్ లైన్ యాపుల భారం తగ్గించి, పనిభారం తగ్గించాలని ఏపీ గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి శంకరమ్మ జిల్లా కార్యదర్శి ఉషా రాణి కోరారుగురువారం ఏపీ గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి, అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా అడిషనల్ డి ఎం హెచ్ ఓ శైలజ కు వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి దాదాపు లక్ష మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని అందుకు కృతజ్ఞతలు ఆనాడే తెలిపారన్నారుసచివాలయాల్లో ఇతర శాఖల ఉద్యోగుల కన్నా హెల్త్ సెక్రెటరీలకు దాదాపు 42 రకాల యాపులు పెట్టి పనిభారం పెంచారన్నారు.ఆన్ లైన్ యాపులు అప్లోడ్ చేయలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.యాపులు కుదించి పనిభారం తగ్గించాలని కోరారుకిట్ అలవెన్సులు, యూనిఫాం అలవెన్సులు ఇవ్వాలని కోరారు.గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు రోజుకు మూడు సార్లు బయోమెట్రిక్ మినహాయింపు ఇవ్వాలని లేదా ఫీల్డులో ఎక్కడైనా బయోమెట్రిక్ వేసుకొనే వెసులుబాటు కల్పించాలన్నారు.సాదారణ బదిలీలు, గ్రేడ్ -3 నుంచి హెల్త్ అసిస్టెంట్ గా పదోన్నతులు కల్పించాలని, మహిళా ఉద్యోగులు అయిన హెల్త్ సెక్రెటరీలకు రాత్రి 7 నుంచి ఫైలేరియా, రక్త నమూనాలు సేకరణ చేయడానికి పోవాలని చెప్పడం మహిళా ఉద్యోగులకు రాత్రి పూట ఇబ్బందిగా తెలిపారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు సమ్మెలో ఉంటే ఏఎన్ఎమ్స్ అంగన్వాడీ వర్కర్ డ్యూటీ చేయాలనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీల మద్య చిచ్చు పెట్టడం సమంజసం కాదన్నారుహెల్త్ సెక్రెటరీలకు అన్ని సర్వేలు ఒకేసారి చేయాలంటే ఇబ్బంది ఉందని ఒక సర్వే పూర్తి అయిన తరువాత మరో సర్వే చేయాలని కోరారు.హెల్త్ సెక్రెటరీలను అధికారులు ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రెటరీలు సరిత ప్రియ, పద్మప్రియ, లీలా, మాధవి,సలీమున్నీసా, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 23న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

## జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్

రాయచోటి, డిసెంబర్ 21 తరణం ప్రతినిధి డిసెంబర్ 23వ తేదీ రాయచోటి కలెక్టర్ కార్యాలయం నందు ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా నైపున్యా భివృద్ధి సంస్థ అన్నమయ్య జిల్లా వారు సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ శనివారం ఉదయం 9:00 గంటలకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. అపోలో ఫార్మసీస్ లిమిటెడ్ వారు ఫార్మసిస్టు, ఫార్మసీ అసిస్టెంట్, ఉద్యోగాల కొరకు మరియు వినూత్న ఫెర్టిలైజర్స్ వారు సేల్స్ రెప్రజెంటే షన్ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాలకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, ఏదైనా డిగ్రీ, డి ఫార్మసీ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, మరియు పీజీ అర్హత గల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కంపెనీలలో ఎంపిక కాబడిన వారికి నెలకు 8000 నుంచి 20వేల వరకు హోదాను బట్టి జీతం ఇవ్వడం జరుగుతుందని అభ్యర్థులు మీ యొక్క విద్యార్హతలకు సంబంధించిన ధ్రువ పత్రాలు ఫోటోలు తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఆసక్తి గల మహిళా మరియు పురుష అభ్యర్ధులు ఉద్యోగ మేళాలో పాల్గొని మీ అర్హతకు తగిన ఉద్యోగం పొందవచ్చునని మరిన్ని వివరాలకు 9153695289 నెంబర్ను సంప్రదించాలన్నారు.

# గాలివీడు మండలంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు...



రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, మాట తప్పని, మడమతిప్పని నేత సీఎం వైఎస్ జగన్ ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి,మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్ మొద్దీన్,(ఎస్.కె ),సర్పంచ్ లు ఉమాపతి రెడ్డి,కేశవరెడ్డిలు అన్నారు. బుధవారం గాలివీడు మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గాలివీడు మండల కేంద్రలోని ఎంపిడిఓ కార్యాలయంలో జననేత సీఎం జగనన్న జన్మదిన వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెదరని చిరునవ్వే ఆయుధంగా, పోరాడే గుణమే బలంగా , మహానేత వైఎస్ఆర్ ఆశయాలే వారసత్వంగా , పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం జగన్ నడిపిస్తున్నా రన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్ రికార్డ్ సాధిస్తున్నారని అన్నారు.ప్రజా సంక్షేమానికి తండ్రి వై ఎస్ ఆర్ ఒకడుగు ముందుకేస్తే జగన్ రెండడుగులు ముందుకేస్తు న్నారన్నారు. వేల కోట్ల రూపాయల నిధులను సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాలలోకే అందచేసారన్నారు.అర్హతే ఆధారంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నారన్నారు. తన పాదయాత్రలోనూ, ఎన్నికల సమయంలోనూ ఇచ్చిన హామీలను రెండన్నర ఏళ్ల పాలనలో తొంబై ఎనిమిది శాతానికి పైగా హామీలును నెరవేర్చిన ఘనత దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతుల పక్షపాతిగా జగన్ నిలుస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అవి రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.ప్రజల గుండెల్లో జగన్ సుస్థిర స్థానం సంపాదించుకు న్నారన్నారు. ప్రజా రంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. ఆయురా రోగ్యాలతో, నిండు నూరేళ్ల సీఎం జగన్ వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ నల్లాబత్తుని వెంకట రెడ్డి,ఎంపిటిసిలు చిన్న రెడ్డి,సర్పంచ్ లు ఆవుల హరీష్ కుమార్ రెడ్డి,ఉమాప్రభాకర్, వేంకటాద్రి, రామంజుల్ రెడ్డి,వాటర్ షెడ్ చైర్మన్ నల్లాబత్తుని రమణా రెడ్డి,బిసి కన్వీనర్ వల్లెపు నగేష్, మండల యువజన విభాగం అధ్యక్షులు వెంకట్రామి రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షులు నిజమొద్దీన్, వాణిజ్య విభాగం అధ్యక్షులు గంగాధర్,నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ శామీర్,అరుణ చైతన్య కేబుల్ నెట్ వర్క్ ప్రొప్రైటర్ దాసరి మధుసూదర్ రెడ్డి,వైసీపీ నాయకులు జల్లా ధనుంజయ రెడ్డి,ఎస్.ఆర్ భాషా, ఆవుల సుధాకర్ రెడ్డి,విశ్వనాథ రెడ్డి,కుడుముల బయ్యారెడ్డి,మిట్టపల్లె క్రిష్ణా రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డి, జల్లా మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తరపున ఆదుకుంటాం..

## ఎమ్మెల్యే వరప్రసాద్ రావు. ఎమ్మెల్సీలు మెరీగ మురళీధర్,, బల్లి కళ్యాణ్ చక్రవర్తి



నెల్లూరు డిసెంబర్ 21(తరణం బ్యూరో )చిల్లకూరు మండలంలోని కడివేడు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మధులత అనే చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.. గూడూరునుండి కోట వైపు వెళ్ళే మోటారు సైకిల్ ఢీ కొనడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది..చిల్లకూరు మండలంలోని కడివేడు గ్రామానికి చెందిన కలిచేటి మధులత అనే చిన్నారి స్థానిక పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. ఈ క్రమంలో భాగంగా గురువారం పాఠశాలకు వెళ్ళిన చిన్నారి మధులత... పెన్ను మరిచిపోవడంతో ఇంటికి వెళ్ళి తీసుకొస్తానని చెప్పి రోడ్డుపై వెళుతోంది.. అదే సమయంలో గూడూరునుండి కోట వైపుకు వేగంగా వెళుతున్న మోటారు సైకిల్ బాలికను ఢీకొంది. దీంతో ఆ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. బాలిక మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీలు మేరిగ మురళీదర్, బల్లి కల్యాణ్ చక్రవర్తి ఆసుపత్రికి చేరుకుని బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... బాదితులకు చేయూత అందిస్తామని పేర్కొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు.

## కాంగ్రెస్ పార్టీ ని అదరిస్తే పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి. నిమ్మనపల్లి మండల పర్యటన లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి సాహెబ్.



మదనపల్లె డిసెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనేపూర్తి స్థాయిలో అభివృద్ధి సాధ్యమవు తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి సాహెబ్ అన్నారు. గురువారం మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం నందు పలు గ్రామాల్లో పర్యటించి గ్రామీణ ప్రజలతో మమేక మయ్యారు. అలాగే వారి సాధక బాధలను సంవదానంగా విన్నారు. అలాగే వ్యక్తిగత మరియు గ్రామం లోని సమస్యలను అడిగి తెలుకున్నారు. విద్య, వైద్య సౌకర్యాలు కల్పన పై మహిళలు, తల్లిదండ్రులతో చర్చించారు. గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో జరగాల్సిన గ్రామీణ రోడ్లు, మురుగునీటి కాలవల నిర్మాణం పై వారి తో చర్చించడం జరిగింది. దశాబ్దకాలంగా అభివృద్ధికి నోచుకోని పలు సమస్య లను ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రెడ్డి సాహెబ్ వద్ద బాధితులు ఏకరువుపెట్టారు. ఈ సందర్భంగా అయన కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ నేతృత్వంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజల భాగస్వామ్యం తో వంద శాతం అభివృద్ధిచేసి ప్రజాభిమానం పొందుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పఠాన్ ముభారక్ ఖాన్, మండల బిసి నాయకులు ఆర్ నాగరాజు, మదనపల్లి పట్టణ మైనార్టీ నాయకులు మహబూబ్ పీర్, శ్యామీర్ ఖాన్, ఎస్ సి సెల్ నాయకులు ఈ.రవీంద్ర, మదనపల్లి పట్టణ బి సి నాయకులు పాలేటి, సయ్యద్, రామయ్య లు పాల్గొన్నారు.

# ట్యాబులు పంపిణీ చేసిన యం.పి.పి సుధా మాధురి



రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి మండల కేంద్రంలోని ఉర్దూ హైస్కూల్,గర్ల్స్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసిన యం.పి.పి సుధా మాధురి,ఆమె మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు మన జగనన్న ట్యాబులు అందజేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవలనదే సీఎం ఉద్దేశ్యం ప్రతి ఒక్కరు మీ చదువుల కోసం మాత్రమే ట్యాబులు వడాలి చూడాలి సినిమాలు చూడ కూడదు మీ చదువుల కోసమే ఉపయోగించ వలెను ఈ కార్యక్రమంలో యం.ఈ. ఓ ఆంజనేయులు నాయుడు, హెడ్మాస్టర్లు పద్మజ,రమాదేవి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# బి.టి. కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ సమావేశం.



మదనపల్లె డిసెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చారిత్రాత్మక బెసెంట్ థియోసాఫికల్ కళాశాల ప్రభుత్వంలోకి విలీనం అయ్యాక కాలేజ్ ప్లానింగ్ మరియు డెవలప్మెంట్ కౌన్సిల్ (సి.పి.డి.సి) మొట్టమొదటి సమావేశం కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్లో గురువారం జరిగింది. డాక్టర్ జి. ఆనంద్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ అయ్యాక కళాశాల విద్యాశాఖ వారి ప్రామాణిక నిర్దేశాల మేరకు కళాశాల అధ్యాపకులతో, పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సీపీడీసీ నిర్మితమైంది. ఇకపై సీపీడీసీ కళాశాలకు సలహా సంఘంగా పని చేస్తుంది. నేటి సిపిడిసి మొట్టమొదటి సమావేశానికి హాజరైన సభ్యులకు కళాశాల సాదర స్వాగతం పలికింది. కళాశాలలో నూతన యూజీ మరియు పిజి కోర్సుల ఏర్పాటు గురించి, ఠాగూర్ రూమ్ నవీకరణ, కళాశాల ప్రగతితో ముడిపడిన ఇతర విద్యాసంబంధమైన, పరిపాలనా మరియు అభివృద్ధి సంబంధమైన అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. కళాశాల కు పూర్వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంచాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

# ఆదిశేషారెడ్డి స్టేడియంలో మొక్కలు నాటిన. ఎమ్మెల్యే వరప్రసాద్ రావు

## ఎమ్మెల్సీలు మెరీగా మురళీధర్.. బల్లి కళ్యాణ్ చక్రవర్తి



నెల్లూరు డిసెంబర్ 21(తరణం బ్యూరో )రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,నాయకులు కలిసి మొక్కలు నాటారు. అక్కడినుండి సంగం థియేటర్ కూడలి ప్రాంతంకు చేరుకున్నారు.వైఎస్సార్ విద్యార్థి విభాగం అద్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావుతోపాటు ఎమ్మెల్సీలు మేరిగ మురళీధర్,బల్లి కల్యాణ్ చక్రవర్తి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.చంద్రబాబును యువత నమ్మవద్దని, మోసపోతారని ప్రజాప్రతినిధులు వివరించారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

22.12_Thur-Tharanam 1-8.qxd 12/21/2023 7:25 PM Page 7



# రాజంపేటలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



రాజంపేట.డిసెంబర్. 21 (తరణం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం రాజంపేట నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి నందు కేకు కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం పురపాలక కార్యాలయం నందు ఎంఆర్కెఆర్ కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా మేడా మల్లికార్జున రెడ్డి వాలంటీర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ సిటీ గా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని అభివృద్ధి చేసి తీరుతాం...



రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి రాయచోటి అన్నమయ్య జిల్లాకు మణిహారంగా వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం నిలుస్తుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణ సమీపంలోని నక్కల వాండ్లపల్లె సమీపంలో నిర్మించిన వైఎస్ఆర్ పెవిలియన్ మరియు క్రికెట్ స్టేడియంను జిల్లా కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహమ్మద్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషలతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతాలు పలికారు. స్టేడియంలోని అన్ని విభాగాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 29 ఎకరాలలో అద్భుతంగా స్టేడియం నిర్మాణమవుతుండడం హర్షణీయమన్నారు. స్టేడియం నిర్మాణ పనులలో భాగంగా పదిరోజుల్లో పచ్చ దనం కోసం గడ్డి పెంపకం ప్రారంభమవుతోందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పిచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిసిసిఐ తరపున గోపీనాధ్ త్వరలో స్టేడియంను సందర్శించి ఫ్లడ్ లైట్ల ఏర్పాటు విషయం పై దృష్టి సారిస్తారన్నారు. స్టేడియం లో మరో పెవిలియన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. త్వరలోనే రూ 70 లక్షల నిధులతో వాకింగ్ ట్రాక్, గ్యాలరీ నిర్మాణాలు పూర్తి అవుతాయన్నారు.క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు సహకరించిన సీఎం జగన్, ఎంపీ మిథున్, సీఎం కార్యదర్శి ధనంజయ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా, స్థానిక గ్రామస్తులు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ పాలక వర్గానికి, ఆడా అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణం మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నగరవన0



# అయ్యప్ప మాల ధారణం...నియమాల తోరణం...

## ఇరుముడి పూజల్లో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి అయ్యప్ప మాల ధారణంనియమాల తోరణమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మండల కేంద్రమైన రామాపురంలోని హరిహరాదుల ఆలయంలో అయ్యప్ప మాలధారణ చేసిన స్వాముల ఇరుముడి పూజల్లో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ వల్ల ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం, క్రమశిక్షణ తో కూడిన జీవన విధానం,ధార్మిక భావాలు అలవాడుతాయన్నారు.శబరిమలై యాత్ర విజయవంతం కావాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. జెడ్ పి టిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీచైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మురళీ దర్ రెడ్డి,సర్పంచులు నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో వసతులు...





రాయచోటి డిసెంబర్ 21 తరణం ప్రతినిధి సీఎం జగన్ విన్నూత్న విధానాలతో రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి పథంలో నడుస్తోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సీఎం జగన్ జన్మదినం నాడు పట్టణంలోని మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ లో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ పర్మన్ అహమ్మద్ ఖాన్ , మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భావాలు, అధునాతన విద్యా విధానాలపై అవగాహన ఉన్నవైఎస్ జగన్మోహన్ రెడ్డిముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో విద్యారంగం తీరుతెన్నులు మారాయన్నారు.ఓ వైపు మన బడి నాడు%--%నేడు'కార్యక్రమం ద్వారా పాఠశాలలను మెరుగు పరుస్తూనే, మరోవైపు ఆధునిక విద్యా విధానానికి శ్రీకారం చుట్టి విద్యా విధానంలో సమూల మార్పులు తెస్తున్నారన్నారు. ట్యాబ్ దాదాపు రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి రూ. 33,000 లబ్ధి చేకురేలా ట్యాబుల పంపిణీ కార్యక్రమానికి జగన్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. 8వ తరగతి విద్యార్థులు పై తరగతులకు వెళ్లినప్పుడు కూడా ఉపయోగపడేలా 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందించనున్నారన్నారు.పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధనను అందిస్తున్నారన్నారు. విద్యార్థులు ట్యాబ్ లను చదువుల కోసమే సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్యాబ్ లు అందినా అమ్మఒడి అందుతోందన్నారు.నాడు నేడు ద్వారా మాసాపేట, డైట్, కొత్తపేట రామాపురం, రాయుడు కాలనీ లలోని పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేశారన్నారు ఈ విధంగా ఏ ప్రభుత్వం చేయలేదన్నారు.స్కూల్ బ్యాగు, పుస్తకాలు, షూస్ అన్ని వసతులును కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు మన జిల్లా కలెక్టర్ గిరీష ను, జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహమ్మద్ లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ట్యాబులును పంపిణీ చేయడం ఒక చరిత్ర: జిల్లా కలెక్టర్ గిరీష దేశంలో ఎక్కడా లేని విధంగా 8 వ తరగతి నుంచి ట్యాబ్ లను పంపిణీ చేస్తుండడం ఒక చరిత్రఅని జిల్లా కలెక్టర్ గిరీష అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెంపొందుతోంది. ట్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తన విద్యార్థి దశలో ఎదురైన సమస్యలును ఆయన విద్యార్థులతో పంచుకున్నారు . విద్యార్థులకు సులభ పద్ధతుల ద్వారా విద్యాబోధనలుజరుగుతున్నాయన్నారు. బాగా చదువుకుని దేశ సేవకు ఉపయోగపడాలన్నారు జిల్లాలో 16 వేల ట్యాబులును నేడు పంపిణీ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం,మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ రెడ్డి,జాకీర్, బిసి సెల్ విజయభాస్కర్ , కొలిమి ఛాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, గౌస్ ఖాన్, వాల్మీకిసంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, కారంసెట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

# డా.కె విష్ణుమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరము



(అనకాపల్లి.డిసెంబర్21, తరణం ప్రతినిధి)ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అనకాపల్లి మండలం మహాత్మా జ్యోతిబాపూలె గురు కుల పాఠశాల నందు డాక్టర్ వైయస్సార్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రముఖ వైద్యులు మరియు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు తరచుగా వచ్చే చెవి ముక్కు మరియు గొంతు సమస్యలపై అవగాహన మరియు తీసుకోవలసిన చర్యలు జాగ్రత్తలు ముఖ్యంగా చిన్నారులు ఆరోగ్యం బారిన పడకుండా అనారోగ్యం బారిన పడకుండా మంచి పౌష్టిక ఆహారము తీసుకోవాలని అదేవిధంగా చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగినది,అనంతరం విద్యార్థులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గురుకుల పాఠశాల సిబ్బంది,ఫౌండేషన్ సభ్యులు ఈశ్వర్ రావు, నాయుడు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26 న ప్రారంభానికి సిద్ధంగా మహా గురుకులం

## - ఉమ్మడి వైయస్ఆర్ జిల్లాలో మొదటిగా మహా గురుకులం



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 21(తరణం విలేఖరి) : మండల కేంద్రానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో వున్న తోట్లపల్లె గ్రామ సమీపములో 21 కోట్ల రూపాయలతో ఉమ్మడి వైయస్ఆర్ జిల్లాలో మొదటి సారిగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలను ఈనెల 26 న మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ద్వారా ప్రారంభించనున్నట్లు ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. తోట్లపల్లె నందు నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలను ఎమ్మెల్యేతో కలిసి జడ్పిటిసి రామగోవింద రెడ్డి, సహకార పరపతి సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి పాఠశాల నూతన భవనాల పనులను పరిశీలించారు. ఈనెల 26 ప్రారంభానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. 7 ఏండ్ల క్రితం 2016 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మొదట నాబార్డ్ నిధులతో నిర్మించాలనుకున్నా కొన్ని కారణాలతో నాబార్డు తొలగిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. బ్రహ్మంగారి మఠం జడ్పిటిసి రామ గోవిందరెడ్డికి చెందిన కంపెనీ పనులను దక్కించుకోగా కాంట్రాక్టర్ గా బోయిల్లవారిపల్లె శేఖర్ రెడ్డి పనులను పూర్తి చేశారు. ఈనెల 26 న మహా గురుకులం పాఠశాలను ప్రారంభించడానికి మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. నూతన పాఠశాల భవనములో 1000 మంది విద్యార్థులు 5 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఇంగ్లీషులో చదువుకునే అవకాశముంది. అధునాతనమైన వసతులతో కూడిన హాస్టల్, భోజనశాల, లైబ్రరీ, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్, వాచ్ మెన్లకు అన్ని వసతులతో కూడిన క్వార్టర్స్, విద్యార్థులకు విశాలమైన ఆట స్థలము ఏర్పాటు చేశారు. గత మూడేళ్లుగా మహా గురుకులం పాఠశాలను అధికారులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 125 మంది విద్యార్థులు మఠంలోని శ్రీ బాలయోగి గురుకుల పాఠశాలలో చదువుతున్నారు.ఇతర జిల్లాల విద్యార్థులు కూడా చేరవచ్చుడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలను ప్రారంభిస్తే 2024 వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరగాలి. అందులో 25 మంది ఉపాధ్యాయులు, ఒక ప్రిన్సిపల్, 5 మంది నాన్ టీచింగ్ ఉద్యోగులు, ముగ్గురు వాచ్మెన్లు కావాల్సి ఉంటుందని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వైయస్సార్ కడప జిల్లా నుండి కాకుండా కర్నూలు, చిత్తూరు, ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన పేద విద్యార్థులు ఇక్కడ చదువుకునే అవకాశం ఉంది. వచ్చే సంవత్సరానికి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల సంఖ్య ఘనంగా పెరిగేవిధంగా సంబంధిత అధికారులు చొరవచూపేలా ఎమ్మెల్యే ఉత్తర్వులు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తోట్లపల్లె సర్పంచ్ లక్ష్మీదేవి, మండల వైసీపీ అధ్యక్షులు మేకల రత్న కుమార్ యాదవ్, మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, వైసిపి నాయకులు వెంకట్రామిరెడ్డి, శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి చైర్మన్ భర్త బండి సుబ్బరాజాతో పాటు స్థానిక ఎస్సై విద్యాసాగర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# నష్టపోయిన వరిపంట పరిశీలన..

## శాస్త్రవేత్త కిరణ్ కుమార్. ఏ డి శ్రీనివాసులు డి. ఆర్ డి ఏ.పిడి శివ నారాయణ



నెల్లూరు డిసెంబర్ 21(తరణం బ్యూరో )తుఫాను కారణంగా వరినార్లు దెబ్బతిన్న రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, పంట దిగుబడి రావాలంటే తగిన మోతాదులో మందులు వాడాలని శాస్త్రవేత్త కిరణ్ కుమార్, వ్యవసాయ,డీ.ఆర్.సి ఏడిలు శివనారాయణ,మారుతీదేవి, డీ.ఆర్.డీ.ఏ పీడీ శివనారాయణ సూచించారు. సైదాపురం మండలంలోని కమ్మవారిపల్లి,రామసాగరం గ్రామాల్లో వారు పర్యటించి రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి హైమావతి,హెచ్.ఓ ఆనంద్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

బ్రహ్మంగారి మఠం, డిసెంబరు 21(తరణం విలేఖరి) :మండల పరిధిలోని ముడమాల పంచాయతీలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆరోగ్యశ్రీ కార్డులను దిగు, మధ్యతరగతి కుటుంబాలకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబంలో వైద్య సేవల కొరకు రూ.25 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి పంచాయతీలో వైద్య సేవలు అం దించాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు మరింత సేవలు చేయాలని వైఎస్సార్ ఆరోగ్యమిత్ర ఏర్పాటు చేసి అలాగే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎవరైనా లంచం అడిగి 14400 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ పథకం ద్వారా 15 నుంచి 19 రకాల చికిత్సలకు వైద్యం కోసం ఆరోగ్యశ్రీని ఉపయోగించుకోవచ్చన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని గతంలో ఎన్నడూ చూడలేదని రాబోయే 2024 లో మళ్లి వైసీపీ అదికారంలోకి వస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, ముడమాల సర్పంచ్ జయరామిరెడ్డి, ఎంపీటీసీ రామగురివిరెడ్డి, వైసీపీ మండలాధ్యక్షులు రత్నకుమార్, కొండా వెంకటరామిరెడ్డి, మణ్యం శంకర్రెడ్డి, అధికారులు, వైద్యాధికారులు, వైసీపీ కార్యకర్తలు, ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సహకరించిన నక్కవాండ్లపల్లి గ్రామస్తులకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను....

**ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**

**క్రికెట్ స్టేడియం అన్నమయ్య జిల్లాకు ఒక మణిహారం....**

**జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**





అన్నమయ్య డిసెంబర్ 21 (తరణం బ్యూరో)క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సహకరించిన నక్కవాండ్లపల్లి గ్రామస్తులకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి మండలం నక్క వాండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రికెట్ స్టేడియం ను శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త మరియు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నక్క వాండ్లపల్లి గ్రామస్తుల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాదాపు 29 ఎకరాలలో క్రికెట్ స్టేడియం ని నిర్మించగలిగామన్నారు. క్రికెట్ స్టేడియం కు ఇచ్చిన భూమికి బదులుగా వారు ఏవైతే కోరుకున్నారో వాటన్నిటిని అమలు చేస్తామన్నారు. భవిష్యత్తులో ఈ క్రికెట్ స్టేడియం ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే విధంగా చర్య తీసుకుంటామన్నారు. సాప్ వైస్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన ధ్యానచంద్ర తో మాట్లాడానని, ఇక్కడ ఉన్న క్రికెట్ స్టేడియం కు అనుగుణంగా కబడ్డీ, కోకో లాంటి క్రీడలను కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. గ్యాలరీని మరియు డ్రైనేజీ ని 75 లక్షలతో నిర్మాణం త్వరలో చేపట్టనున్నారన్నారు. అతి త్వరలో రాయచోటిలో రంజి మ్యాచ్లను మనం చూడవచ్చన్నారు. స్టేడియం నిర్మాణంలో సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి ఓఎస్ డి ధనుంజయ రెడ్డి కి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కి కృత్షతలు తెలియజేసారు. రాయచోటికి క్రికెట్ స్టేడియం, శిల్పారామం, నగరవనం లాంటి ఎన్నో అభివృద్ధి పనులను కేటాయించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ.... క్రికెట్ స్టేడియం అన్నమయ్య జిల్లాకు ఒక మణిహారం అని కొనియాడారు. రాయచోటిలో నూతనంగా నిర్మించిన క్రికెట్ స్టేడియం ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి మౌలిక సదుపాయాలు చాలా ముఖ్యమని, వాటిలో భాగంగానే శిల్పారామం, నగరవనం లాంటి అభివృద్ధి పనులను మన జిల్లాకు కేటాయించారన్నారు. నక్క వాండ్ల పల్లి లో 29 ఎకరాలలో ఏర్పాటుచేసిన క్రికెట్ స్టేడియం కేవలం క్రికెట్ కొరకు మాత్రమే కాదని, ఈ ప్రాంతం ఒక క్రీడల కేంద్రంగా అభివృద్ధి చెందనుందన్నారు. ఫుట్బాల్ లాంటి ఇతర క్రీడలకు ఇండోర్ స్టేడియం నిర్మాణం కొరకు 50 కోట్లకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. ప్రజలకు ఆరోగ్యం బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మన గౌరవ ముఖ్యమంత్రి గారు సూచించినట్లుగా క్రికెట్ వంటి క్రీడల లో పాల్గొని ప్రజలందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే సచివాలయం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మొదలవబోతోందన్నారు. ఈ స్టేడియం నిర్మాణంలో రాయచోటి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని ఆయన సహాయ సహకారాలు లేకుంటే ఇది సాధ్యమయ్యేది కాదన్నారు. ఈ స్టేడియం నిర్మాణంలో ప్రజలను ఒప్పించి నిర్మాణానికి సహకరించేట్లుగా చేసిన నక్కవాండ్లపల్లి సర్పంచ్ ప్రభావతమ్మ సేవలు అభినందనీయమన్నారు. క్రికెట్ స్టేడియం నిర్మాణంలో సహకరించిన నక్కవాండ్లపల్లి ప్రజలకు, ఆర్ అండ్ బి ఇంజనీర్లకు, భూమి ఆక్రమణ కాకుండా కాపాడిన అధికారులకు, నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం క్రికెట్ స్టేడియం కు అనుబంధంగా గ్యాలరీ, డ్రైనేజీ సిస్టం మరియు పాదచారులకు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ గురు మోహన్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్ అండ్ బి ఎస్ ఈ సహదేవరెడ్డి మునిసిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, రాయచోటి మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, నక్క వాండ్లపల్లి సర్పంచ్ ప్రభావతమ్మ, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దీనబంధు స్వచ్ఛందసంస్థ నిర్వాహకుడు జనార్దన్ రెడ్డి జిల్లా విద్యాశాఖఅధికారికి 50, 000లు అందజేత

**- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా చేతులమీదుగా అందించడం జరిగింది.**

**-జిల్లాస్థాయిలో వరుసగా మొదటి ఐదు స్థానాలలో నిలిచినవారికి అందించాలని విజ్ఞప్తి.**



కడప, చిన్న చౌక్, డిసెంబరు -21-(తరణం విలేఖరి)-గురువారం కడపనగరంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జయనగర్ కాలనీనందు రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో జిల్లాస్థాయిలో మొదటి ఐదుస్థానాలలో నిలిచినవారికి 15000, 12500, 10000, 7500, 5000 ఇవ్వవలసిందిగా ఆయన జిల్లావిద్యాశాఖ అధికారిని కోరడం జరిగింది.అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్థన్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడపమండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో టెక్నాలజీ తో కూడిన విద్య...

**. ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**

**రాష్ట్ర భవిష్యత్తు పిల్లల చదువుల పై ఆధారపడి ఉంటుంది...**

**....జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**






అన్నమయ్య డిసెంబర్ 21(:తరణం బ్యూరో)దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో టెక్నాలజీ తో కూడిన విద్యను అందించడం జరుగుతోందని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ మరియు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం యచోటి లోని మాసాపేట లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బైజూస్ వారి సహకారంతో ట్యాబుల ద్వారా విద్యను అందించడం దేశంలోనే ప్రథమం అన్నారు. ఎనిమిదవ తరగతి పిల్లలకి పాఠాలను వీడియోల ద్వారా అందించడం ద్వారా పిల్లలకు బాగా అర్థమవుతాయని గౌరవ ముఖ్యమంత్రి గారి గొప్ప ఆలోచన మరియు సదుద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఈ ట్యాబులను కేవలం విద్య కొరకు మాత్రమే ఉపయోగించుకోవాలని, ఇతర ఎటువంటి వీడియోలను చూడరాదని పిల్లలకు సూచించారు. క్రిందటి సంవత్సరం 8వ తరగతి (ప్రస్తుత 9వ తరగతి)పిల్లలకు అందించిన ట్యాబులు ఉపయోగకరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడగగా చాలా ఉపయోగపడుతున్నాయని విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్య ఉంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్లు సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చారని, వారిని ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకోవాలని పిల్లలకి సూచించారు. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ... రాష్ట్ర మరియు దేశ భవిష్యత్తు పిల్లల చదువులపై ఆధారపడి ఉంటుందని, అమెరికా చైనా లాంటి దేశాలతో పోటీ పడాలంటే టెక్నాలజీతో కూడిన చదువు అవసరం అన్నారు. తాను డిగ్రీ చదువుతూ ఉండగా కంప్యూటర్ను మొదటిసారిగా వాడానని, నేటితరం పిల్లలకు ఎనిమిదవ తరగతిలోనే రాష్ట్ర ప్రభుత్వం ట్యాబుల పంపిణీ కార్యక్రమం చేపడుతోందన్నారు. ట్యాబుల ద్వారా అందించే విద్యను పిల్లలందరూ సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. పిల్లలు పాఠాలు చదవడం కంటే దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ఎక్కువగా అర్థం చేసుకుంటారని పలు నివేదికలు పేర్కొన్నాయని, ట్యాబుల ద్వారా పాఠాలు పిల్లలకు బాగా అర్థం అవుతాయన్నారు. అన్నమయ్య జిల్లాలో దాదాపు 16 వేల ట్యాబులను పంపిణీ చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, విద్యాశాఖ అధికారులు, రాయచోటి మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# తిరుప్పావై ప్రవచనం నిర్వహణ



ఒంటిమిట్ట డిసెంబర్ 21 తరణం విలేఖరి ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో గురువారం తిరుపతి తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు తిరుప్పావై ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ భాష్యం అప్పలాచార్యుల వారి ఆంధ్ర అనువాదముతో కూడిన ఐదవ పాదము భక్తులకు వివరించారు. ఆయన ప్రసంగిస్తూ ఆశ్చర్యకరములగు చేష్టలు కలవాడును, నిత్యము భగవత్సంబంధము గల ఉత్తరదేశమునందలి మథురానగరానికి నిర్వాహకుడును, పవిత్రము, అగాధమునగు జలముగల యమునానదిరేవే తనకు గురుతుగా కలవాడును, గోపవంశమున ప్రకాశించిన మంగళదీపము అయినవాడును, తల్లి యశోద గర్భమును ప్రకాశింప చేయునటులు త్రాడుచే కట్టబడి దామోదరు డైనవాడును నగు కృష్ణభగవానునివద్దకు మనము పవిత్రులై వచ్చి, పరిశుద్ధములగు పుష్పములతో నర్చించి, అంజలిఘ్టటించి, వాక్కుతో కీరించి, మనసార ధ్యానించినచో మన పూర్వసంచిత పాపరాశియు, ఆగామిపాపరాశియు అగ్నిలో పడిన దూదివలె భస్మమైపోవును. కావున భగవానుని నామములను పాడుదు అని వివరించారు. ప్రవచన ప్రసంగానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపర్డెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, విజిలెన్స్ ఆఫీసర్ గంగులయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు.

**అన్నదానం, ఆటో డ్రైవర్లు కు యూనిఫామ్, మహిళలకు చీరలు పంపిణి.**

**మల్లెల ఫౌండేషన్ అధ్యక్షులు మల్లెల పవన్ కుమార్ రెడ్డి.**



మదనపల్లె డిసెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం స్థానిక మిషన్ కాంపౌండ్ గ్రౌండ్ నందు అత్యంత వైభవంగా నిర్వహించారు. మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో ఆటో డ్రైవర్లకు యూనిఫాంతోపాటు వారి కుటుంబ సభ్యులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా సియం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జగన్ మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అభిమానుకకు, కార్యకర్తలకు పంచి పెట్టి దేశానికి దిక్సూచిగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. తాను గత పది సంవత్సరాలుగా మదనపల్లి నియోజకవర్గం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని, ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ కుటుంబాలకు అండంగా నిలచారన్నారు. కుల మతాలకు అతీతంగా తాను సేవా కార్యక్రమాలు చేస్తుంటే తనకు అనేక ఇబ్బందులు కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పదవులను ఆశించకుండా ప్రజాహితం కోసమే సేవా కార్యక్రమాల తో ప్రజలతో మమేకం కావడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్లెల నరేంద్ర రెడ్డి, జయభారత్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, లక్ష్మీపతి రాయల్, ఆనంద్, నాగరాజు, జ్యోతి, వర ప్రసాద్, రెడ్డి, రాఘవేంద్ర యాదవ్, రఫీ, మౌళి, వెంకట స్వామి, దివాకర్, సలీమ్, లతీఫ్ మరియు జగన్ మోహన్ రెడ్డి అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



ఒంటిమిట్ట డిసెంబర్ 21 తరణం విలేఖరికడప జిల్లా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో గురువారం ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోనీ ఎంపీపీ భవనంలో నిర్వహించారు. గిడ్డంగుల శాఖ స్టేట్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి,, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు వైఎస్ఆర్సిపి నాయకులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రాచపల్లి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు,సర్పంచులు, మండల మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.